

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 309 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 06, అక్టోబర్ 2025 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# గ్రూప్ 1పై సీబీఐ విచారణకు సిద్ధమా..?








డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**ఆదర్శంగా నిర్వహించమంటూ ఆధారాలను ఎందుకు దాస్తున్నారు**

**నిరుద్యోగుల ఆర్టిఐ వినతి పత్రాలను తోసిపుచ్చుతున్న టీజీపీఎస్సీ**

**అధికారికంగా ఫలితాలు విడుదలయ్యాక సీక్రెట్ ఏముంటుంది**

**పబ్లిక్ ఆధారాలను ప్రివిలేజ్డ్ ఆధారాలుగా మారుస్తున్నారు**

**మరో ఓబులాపురం మైనింగ్ కేసు రీతిలో గ్రూప్ 1 నియామకాలకు తావిస్తున్నారా**

**బలవంతంగా ఉద్యోగాలు కేటాయిస్తే చెల్లుబాటు అయినట్లేనా**

**భారత రాజ్యాంగ హక్కులను గాలికి వదిలేస్తున్న ప్రభుత్వం**

**గ్రూప్1నియామకాలలో తవ్వినా కొద్దీ తప్పులెల్లుతున్నాయి**

**మెయిన్స్ రాత పరీక్ష "కీ" ఆధారాలను వెల్లడించండి**

**ఏ చట్టంలోని ఆధారాలను చూపిస్తూ డిజిపిఎస్సి చైర్మన్ నియామకం చేపట్టారు**

**డాక్టర్ బరిగెల శివ**




హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గ్రూప్ 1 కు సంబంధించిన కేసు విచారణను సిబిఐకి అప్పగించాలని డాక్టర్ బరిగెల శివ డిమాండ్ చేశారు.జీవో నెంబర్ 55ను రద్దుపరిచి జీవో నెంబర్ 29 ని తీసుకువచ్చిన ప్రభుత్వం గ్రూపు 1 రాత పరీక్ష మొదలుకొని నియామక పత్రాలను ప్రకటించే వరకు తెలంగాణ అసెంబ్లీలో ఎక్కడ చర్చకు రాలేదని దానివల్ల గ్రూప్ 1 సంబంధించిన ఉద్యోగ నియామక పత్రాలపై తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలుపలేదన్నది స్పష్టంగా అర్థం అయిపోతుందని అన్నారు.గతంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ఓబులాపురం మైనింగ్ కేసు ఏ విధంగానైతే విచారణ చేపట్టబడిందో అందులో ప్రధానంగా కేసు విచారణలో భాగంగా బెయిల్ మంజూరు చేయడానికి జడ్జ లాలూచీపడినాడని చివరకు

- మిగతా 2లో..

## బ్యాంకుల్లో క్లెయిమ్ చేయని సొమ్ము 1.84 లక్షల కోట్లు

**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ వెల్లడి**

**మీ సొమ్ము- మీ హక్కు పేరుతో 3 నెలలు అవగాహన కార్యక్రమం నిర్వహిస్తాం**

**అర్హులను గుర్తించి అందచేస్తామని హామీ**

(హైదరాబాద్ జై భీమ్ న్యూస్)

బ్యాంక్ డిపాజిట్లు, బీమా, ప్రావిడెండ్ ఫండ్, షేర్లు ఇలా వివిధ రూపాల్లో బ్యాంక్లు, ఇతర సంస్థల వద్ద ఈ అన్ క్లెయిమ్ నగదు ఉందని ఆర్థిక మంత్రి చెప్పారు. ఈ మొత్తాలను అర్హులైన వారికి చేరేలా అధికారులు ఈ మూడు నెలల్లో అన్ని ప్రయత్నాలు చేయాలని సూచించారు. సరైన పత్రాలు సమర్పించి నగదు పొందాలని ఆమె కోరారు. ఈ సొమ్ముకు ప్రభుత్వం కస్టోడియన్ గా వ్యవహరిస్తోందన్నారు. అన్ క్లెయిమ్ డిపాజిట్ల కోసం ఆర్బీఐ ఒక పోర్టల్ ను రూపొందించిందని చెప్పారు. ఈ పోర్టల్ ద్వారా పౌరులు తమకు చెందిన నగదును క్లెయిమ్ చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంక్లపై ఉందన్నారు. అవసరమైతే గ్రామాల్లోనూ బ్యాంక్లు ప్రచారం నిర్వహించాలని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ కోరారు.







## ఆర్టీసీ కార్గో సేవలు ప్రైవేట్ పరం

**లాభాల్లో ఉన్న విభాగం బదిలీపై విమర్శలు**

3

## బరాబర్ కబ్జా చేస్తా.. ఫెన్సింగ్ వేసుకుంటా"

**హైడ్రాకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

**వివాదాస్పద 11 ఎకరాల భూమిపై బాజప్తా ఫెన్సింగ్**

**హైడ్రా నిశ్శబ్దం ప్రశ్నార్థకం**

5





## రాయపర్తి ఎస్సై సేవలు కొనియాడదగినవి

**పేదలకు అండగా నిలుస్తున్న ఎస్సై ముత్యం రాజేందర్**

**పోలీస్ సేవలకు ప్రతీకగా నిలుస్తుండడం ఎంతో గొప్పతనం**

**పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కల్పిస్తున్న రాయపర్తి ఎస్ హెచ్ఓ**

**ఎస్సై ముత్యం రాజేందర్ ను మనస్ఫూర్తిగా సన్మానించిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ**

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# గ్రూప్ 1 పై సిబిఐ విచారణకు సిద్ధమా...?

మొదటి పేజీ తరువాయి

న్యాయమూర్తిని కూడా అరెస్టు చేసిన దాఖలాలు కలవన్నారు.ప్రస్తుతం గ్రూప్ 1 నియామకాలపై జరుగుతున్న పరిణామాలను ఉత్కంఠతలను నిరుద్యోగుల ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థి పరిశోధకుల ఆవేదనలను చూస్తుంటే సుప్రీంకోర్టు గ్రూప్ 1 కు సంబంధించిన కేసును సుమోటోగా స్వీకరించి సిబిఐకి అప్పగిస్తూ ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరుద్యోగుల ఆవేదనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వాలు రాజ్యాంగ విరుద్ధమైన నిర్ణయాలను రాష్ట్ర ప్రభుత్వ పరిధిని దాటి అమలుపరుస్తున్నప్పుడు న్యాయస్థానాలు తక్షణమే చొరవ తీసుకొని ప్రభుత్వాలను మందలిస్తుండడంతో పాటు ప్రజావాద్యాలను పరిగణలోనికి తీసుకొని రక్షణ కల్పించాల్సిన అవసరం గురుతర బాధ్యత కలదన్నారు.మొండి వైఖరిని ప్రదర్శిస్తూ న్యాయస్థానాలను లెక్కచేయకుండా అక్రమాల పరంపరను కొనసాగించడం ఆదర్శం అనుకుంటున్న అధికార వ్యవస్థ ప్రభుత్వ వ్యవస్థ ప్రజా పరిధిలో ఉంచవలసిన ఆధారాలను ప్రివిలేజ్డ్ ఆధారంగా పరిగణించడం ఎంతవరకు సమంజసమో పబ్లిక్ సర్వీస్ కమిషన్ అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.లెక్కకు మించిన సంఖ్యలో సమాచార హక్కు చట్టం కింద వినతి పత్రాలు సంధించబడుతుండగా వినతి పత్రాలకు అనుగుణంగా కావలసిన సమాచారాన్ని ఇవ్వకుండా రహస్యంగా గోప్యంగా దాస్తున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్, ప్రభుత్వం,న్యాయస్థానాల పరిధిలో ఉన్నటువంటి కేసుకు మధ్యస్థంగా ఉద్యోగాలను ఎలా ప్రకటించారో ఎలా నియామక పత్రాలను అందించారో న్యాయస్థానాలకు తెలిపే ముందు తెలంగాణ ప్రజలకు తెలియజేయడని సవాల్ విసిరారు.నియామక పత్రాలు విడుదల చేశాక ప్రభుత్వ చిత్తశుద్ధిని, టీజీపీఎస్సీ శాఖ చిత్తశుద్ధిని నిరూపించుకోవడం కోసం అధికారులే స్వతహాగా సంబంధిత పూర్తి ఆధారాలను ప్రభుత్వ వెబ్సైట్లో పొందుపరిచి నిజాయితీని కనపరచాలిగాని డిమాండ్ చేశారు. ఫలితాలు విడుదలయ్యాక ఆధారాలను దాయడం సమాచార హక్కు చట్ట విరుద్ధమని అధికారులకు తెలియదా అంటూ ప్రశ్నించారు.డివిజనల్ బెంచ్ ,సింగిల్ బెంచ్ ఉత్తర్వులను అసెంబ్లీలో చర్చించడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందా అని అడిగారు.దేన్నైనా విస్తృతంగా చర్చించి ప్రజాక్షేత్రంలో పొందుపరిస్తేనే ప్రజలకు బలమైన విశ్వాసం ఏర్పడుతుంది గాని ఆధారాలను దాసినంత మాత్రాన తప్పులను ఎంతకాలం కప్పిపుచ్చగలమన్న సంగతిని ప్రభుత్వం అధికార వ్యవస్థ గుర్తుంచుకోవాలన్నారు.గ్రూప్ 1 కేసుకు సంబంధించి ఈడబ్ల్యూఎస్ కోటాను జీవో నెంబర్ 29లో పొందుపరిచిన ప్రభుత్వం అధికార యంత్రాంగం గ్రూప్ 1 నియామక పత్రాలలో భారత రాజ్యాంగ విరుద్ధంగా ఎమ్మార్వోలు విచారించి ధ్రువీకరించిన కుల ధ్రువీకరణ ఆధార పత్రాలపై సంబంధిత ధ్రువపత్రాలకు చెందిన వ్యక్తుల ఆస్తుల వివరాలపై విచారణ జరిపించే కోణంలో ప్రభుత్వం ఎందుకు తప్పించుకుంటుందని ప్రశ్నించారు.అసలు కైతే ఈడబ్ల్యూ ఎస్ కోటాను జీవో నెంబర్ 29 లో పొందుపరిచినప్పుడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ శాఖ ఏ విధమైనటువంటి నియమాలను అడాప్ట్ చేసుకున్నదో ఆధార రూపితంగా తెలియజేయడని సూటిగా అడిగారు.రాజ్యాంగ విరుద్ధంగా నింపిన పోస్టులను కోర్టు ఎందుకు రద్దు పరచదంటూ విన్నవించారు.గ్రూప్ 1 నియామక పత్రాలపై ప్రభుత్వం కీ నోట్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.దానితోపాటు గ్రూప్ 1నియామక పత్రాలపై పూర్తి ఆధారాలతో కూడిన శ్వేత పత్రాన్ని టీజీపీఎస్సీ శాఖ విడుదల చేయాలని సవాల్ విసిరారు.న్యాయస్థానాలను తప్పుతో పట్టిస్తున్నది ఎవరంటూ సూటిగా నిలదీశారు.మెయిన్స్ ఫలితాల విడుదలలో కోరం లోపం స్పష్టంగా కానవస్తున్నప్పుడు దాన్ని పబ్లిక్ సర్వీస్ కమిషన్ శాఖ ఎలా సవరిస్తుందో తెలుపండి అంటూ అడిగారు. ఫలితాలను విడుదల చేశాక కోరం సభ్యులను ఆలస్యంగా నింపడం ప్రభుత్వం ప్రభుత్వ అధికారిక శాఖలు గొప్పతనంగా భావిస్తున్నాయని నిలదీశారు.బలవంతంగా ఉద్యోగాలు కేటాయిస్తే చెల్లుబాటు అయినట్లేనాని ప్రశ్నిస్తూ రాజ్యాంగ హక్కులను గాలికి వదిలేసిన ప్రభుత్వం ప్రభుత్వ అధికారిక వ్యవస్థలు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవడానికి కేసును సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.సభలమీద గొప్పలు చెప్పుకుంటే సరిపోదు గాని నిరుద్యోగుల ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పలేని ప్రభుత్వం యంత్రంగాలు కేసు విచారణను అసెంబ్లీలో అత్యవసర చర్చ వేదిక ఏర్పాటు చేయడానికి గాని సిబిఐచే విచారణ జరిపించడానికి గాని అంగీకరించాలన్నారు.ఉస్మానియా విశ్వవిద్యాలయ విద్యార్థులు,ఉద్యమకారులు జేఏసీ నాయకులు పరిశోధకులు ప్రశ్నిస్తే ద్రోహుల్లాగా పరిగణిస్తున్న ప్రభుత్వం ప్రభుత్వ యంత్రాంగం రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలే ఊహించని తప్పులకు పాల్పడితే అలాంటి వాళ్లను ఏమనాలో చెప్పాలని నిలదీశారు.రాజ్యాంగ విరుద్ధమైన ప్రతి కార్యక్రమం దేశద్రోహం కింద వస్తుందని అలాంటిది రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల హక్కులను కాలరాయడం అధికార దుర్వినియోగంతో పాటు దేశద్రోహం కాదంటూ సూటిగా అడిగారు. విద్యార్థులు ప్రశ్నిస్తే తప్పుగా భావిస్తున్న అధికార యంత్రాంగం,అధికారుల తప్పులను ఎందుకు కప్పిపుచ్చుకుంటున్నారని సూటిగా అడిగారు.గ్రూప్ 1 ఫలితాలను విడుదల చేయడానికి ముందు నెల రోజులపాటు టీజీపీఎస్సీ శాఖ సంబంధించిన చైర్మన్ బుర్ర వెంకటేశం, సభ్యులు ప్రముఖ మంత్రి ,ముఖ్య సలహాదారుల, టవర్ లొకేషన్స్ మొబైల్ కన్వర్జేషన్ ఆధారాలను ఎన్నిసార్లు రహస్యంగా కలుసుకొని మంతనాలు జరుపుకున్నారో జియో టవర్ లొకేషన్స్ ఆధారంగా వెలుగులోనికి తీసుకువచ్చే సాహసం ప్రభుత్వం, న్యాయస్థానాలు చేయగలవా అంటూ అడిగారు.వాటన్నిటి ఆధారాలను అసెంబ్లీ సాక్షిగా బయట పెట్టండి అంటూ ప్రభుత్వానికి సవాల్ విసిరారు.మొదటి నుండి ప్రభుత్వంపై విశ్వాసం కోల్పోయినందునే తెలంగాణవాదులు న్యాయస్థానాలను ఆశ్రయించారని తెలిపారు.అలాంటిది న్యాయస్థానాలను కూడా ప్రభావితం చేసి తప్పులను కప్పిపుచ్చుకుంటామంటే ఎట్టి పరిస్థితుల్లో కుదరదు అంటూ హెచ్చరించారు.ఎమ్మెల్సీ మహానుభావులు విద్యా కమిషన్ చైర్మన్ మహానుభావులు తెలంగాణ ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న అక్రమాలకు వంతపాటలు పాడుతున్నారా ప్రశ్నిస్తున్నారా తెలుపండి అంటూ నిలదీశారు.అర్ధరాత్రి దొడ్డి దారిన నిర్వహించిన ప్రయోగాలను ఆదర్శమంటున్నారు ఆధారాలను తెలపడానికి ఎందుకు జంకుతున్నారు అంటూ ప్రశ్నించారు.రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహించబడిన ప్రక్రియలు ఏవైనా సరే అట్టి కేసులను సుప్రీంకోర్టు సుమోటగా స్వీకరించి తెలంగాణ వాదులకు నిరుద్యోగులకు అండగా నిలవాలని కోరినారు.కేసుల విచారణను పొడిగిస్తూ కాలయాపన చేయడం ఏమాత్రం సబబు కాదని తక్షణమే ప్రభుత్వాల ఆగడాలపై న్యాయస్థానాలు నిజ నిరూపణతో కూడిన నిర్ధారణను బహిరంగ పరుస్తూ నిగ్గు తేల్చండని విన్నవించారు.తెలంగాణ ప్రభుత్వం అభ్యర్థులకు ఇచ్చిన నియమక పత్రాలను సుప్రీంకోర్టు పూరించుకోమని గాని పూర్తి చేసుకోమని గాని ఎక్కడా ఆజ్ఞాపించలేదంటూ అంటూ గుర్తు చేశారు.మధ్యంతర ఉత్తర్వులతో ఉద్యోగాలను కేటాయించడం రాజ్యాంగ విరుద్ధం కాదా అంటూ తెలియజేస్తూ ముందస్తుగా దానిని తేల్చడంటూ సవాల్ విసిరారు.

**జై భీమ్ సంస్థ పోరాటంలో పక్షపాతం లేదు..**

అన్యాయం ఎక్కడ జరిగితే అక్కడ ప్రశ్నించడం కోసం స్థాపించబడిన జై భీమ్ సంస్థ దేశవ్యాప్తంగా తప్పిదాలకు పాల్పడుతున్న వ్యక్తులు, వ్యవస్థలు ప్రభుత్వాలు చిన్న పెద్ద తారతమ్య భేదం ఏమీ లేకుండా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయం కోసం పోరాటం చేయడంలో నిశ్నాతను ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నమనేది ఎవరు గుర్తించిన ఎవరు గుర్తించకపోయిన ఆత్మగౌరవంతో బ్రతకడమే జై భీమ్ సంస్థ గొప్పతనం అని దానిని ప్రజాస్వామ్యబద్ధంగా న్యాయపోరాటాలు చేయడంలో ఎక్కడ వెనకాడబోమని గుర్తుకు చేస్తూ తప్పులకు పాల్పడుతున్న వారు ఎంతటి వారైనా నిలదీయడమే మా లక్ష్యం అంటూ గుర్తు చేశారు.ప్రధానంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నియామకాలకు పుట్టినిల్లుగా భావిస్తున్న తెలంగాణ ప్రజలు తెలంగాణ నిరుద్యోగ మేధావులు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే టీజీపీఎస్సీ శాఖను ప్రక్షాళన చేసామని ప్రభుత్వం తెలపడాన్ని స్వాగతించిన సందర్భంలో గతంలో రద్దయిన గ్రూప్ 1ఉద్యోగ నియామక ప్రక్రియ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రియాశీలకంగా తీసుకుందని టీజీపీఎస్సీ శాఖ నియమాలకు విరుద్ధంగా చైర్మన్ నియామకం ఐఏఎస్ అధికారిని నింపడం పూర్తి విరుద్ధం అని గుర్తెరుగకుండా.అక్కడినుండి మొదలైన అక్రమాల పరంపర ప్రక్రియలు ఒక వెనుక మరొకటి కొనసాగుతూనే ఉన్నాయని అందులో భాగంగానే గ్రూప్ 1కు సంబంధించిన ప్రక్రియపై తెలుగు రాష్ట్రాలవ్యాప్తంగా మొట్టమొదటిసారి పోరాటం మొదలుపెట్టింది జై భీమ్ సంస్థే నన్న సంగతిని గర్వంగా తెలుపగలమన్నారు.మెయిన్స్ ఫలితాలు విడుదలైన మరుసటి రోజుతో పాటు చైర్మన్ నియామక ప్రక్రియ మొదలుకొని జై భీమ్ పత్రికలో ప్రధాన వ్యాసాలుగా పత్రిక యజమానిగా నా బాధ్యతను నిర్వహిస్తున్నానని తెలంగాణ నిరుద్యోగ ఉద్యమకారుల పరిశోధకుల తరఫున నిలబడుతున్నందుకు ఆనందంతో పాటు గర్వంగా ఉందని తెలుపారు.కోరం లోపం కొంపలార్పనుందా,గ్రూప్1 ఫలితాలలో గందరగోళం,గ్రూప్1అక్రమాలపై నిగ్గుతేల్చండి,నిరుద్యోగులను నింద ఉంచుతున్నది ఎవరు,ముందు చూపులో మహామోసంలిఆత్మగౌరవం ఆకలిచావులు, పంతం నెగ్గించుకున్న ప్రభుత్వం,నిరుద్యోగులపై నిప్పురాజేస్తున్నారు,న్యాయస్థానాల తీర్పులో **నాణ్యత లోపం,గ్రూప్1 ఫలితాలపై సిబిఐ విచారణకు సిద్ధమా..?**

ఇలా ప్రసిద్ధమైన వ్యాసాలు రాస్తూ నిరుద్యోగులకు న్యాయం జరగాలని పోరాటం చేయడంలో సంసిద్ధతను నిజాయితీని ఒంటరి పోరాటాన్ని కనపరుస్తున్నామని గుర్తుకు చేశారు.దాని ఫలితంగా ఎన్నో రాజకీయ ఒత్తిళ్ళను ఎన్నో మానసిక దాడులను ఎన్నో అసాంఘిక శక్తుల కుట్రలను ఎదుర్కొంటూ భరిస్తూ భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును నిలబెట్టే జై భీమ్ సంస్థ యజమానిగా తన బాధ్యత నిర్వహిస్తున్నందుకు తెలంగాణ ప్రజాస్వామ్యవాదులు నిరుద్యోగ మేధావులు విద్యార్థి పరిశోధకులు నిజాయితీ కలిగిన రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు న్యాయ సమస్యకై పోరాటం చేస్తున్న జై భీమ్ పత్రికకు జై భీమ్ టీవీకి సంస్థకు అండగా నిలవాలని కోరారు.పోరాటం ప్రారంభించి మధ్యలో పెరికితనంతో పారిపోయే వాళ్లను ఎంతోమందిని చూస్తాం గాని న్యాయం కోసం పోరాటం చేస్తూ చివరి వరకు హక్కుల రక్షణకై పోరాటం చేయడంలో జై భీమ్ సంస్థ ప్రత్యేకతే వేరని దానికోసం నిలబడడంలో ఎంతో ఆత్మగౌరవంతో కూడిన గర్వం బాగుంటుందని దానిని మనస్ఫూర్తిగా ఆస్వాదిస్తున్నందుకు ధన్యజీవులంగా భావిస్తామన్నారు.

# రాయపర్తి ఎస్సై సేవలు కొనియాడదగినవి

పేదలకు అండగా నిలుస్తున్న ఎస్సై ముత్యం రాజేందర్
పోలీస్ సేవలకు ప్రతీకగా నిలుస్తుండడం ఎంతో గొప్పతనం
పోలీసుల పట్ల ప్రజలకు భరోసా కల్పిస్తున్న రాయపర్తి ఎస్ హెచ్ఓ
ఎస్సై ముత్యం రాజేందర్ ను మనస్ఫూర్తిగా సన్మానించిన జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ



**రాయపర్తి మండలం జై భీమ్ న్యూస్:-**

ప్రజా సేవకు అతీతంగా పనిచేస్తున్న పోలీస్ అధికారులను గౌరవించుకోవాలని జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ గెలుపునిచ్చారు.రాయపర్తి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ముత్యం రాజు మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు సరైన ప్రాధాన్యతనిస్తూ ఎక్కువ సమయం పోలీస్ స్టేషన్కు కేటాయిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపడాన్ని తెలుసుకున్న జై భీమ్ సంస్థలు అధినేత తనే స్వయంగా పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్సై ముత్యం రాజేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.స్టేషన్లో ప్రజల కోసం నిర్వహిస్తున్న సేవల పట్ల తెలుసుకొని ఆశ్చర్య యుక్తులైనారు.ఎస్సై స్థాయిలోనే ఇంతటి నిర్దిష్టమైన సేవలకు కట్టుబడి ఉన్న ముత్యం రాజేందర్ కు ఉన్నతమైన భవిష్యత్తు ఉందని అభినందించారు.ప్రజా సేవకు కట్టుబడి ఉండడం జన్మతా పుణ్యమని అలాంటిది యవ్వన వయస్సులో అసాధ్యమైన ఆలోచనలతో ముందుకు సాగడం ఎస్సై రాజేందర్ వ్యక్తిగత గొప్పతనంలా భావించాలన్నారు.తన పై అధికారులు తనపై ఉంచిన నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా ప్రజా సేవకు కట్టుబడి ఉండడం ప్రత్యేకమైన అభినందనీయమన్నారు. ప్రజాసేవలో ఆదర్శంగా నిలుస్తూ సమాజానికి అంకితభావంతో సేవలందిస్తున్న ఆయన వంటి అధికారులు నేటి తరానికి స్ఫూర్తి ప్రదాతలుగా వెలుగొందగలరని బలమైన విశ్వాసాన్ని ప్రకటించారు.o

# పాంగోలిన్ స్కేల్స్ అక్రమ రవాణా చేస్తున్న ముఠా గుట్టురట్టు

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

అరుదైన అడవి జంతువు అలుగు (పాంగోలిన్) పొలుసుల అక్రమ రవాణా చేస్తున్న ముఠాను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు పట్టుకున్నారు. గోప్య సమాచారంతో హనుమకొండలో ఆదివారం దాడులు నిర్వహించిన అధికారులు నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 6.53 కిలోల పాంగోలిన్ స్కేల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు అడవుల్లో అలుగులను వేటాడి వాటి చర్మంపై ఉండే పొలుసులను వేరు చేసి నిల్వచేస్తూ ఉన్నారు. ఈ పొలుసులకు అంతర్జాతీయ మార్కెట్‌లో భారీ డిమాండ్ ఉండటంతో వీటిని ఆగ్నేయాసియా దేశాలకు స్మగ్లింగ్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అలుగు పొలుసులను కొందరు ఔషధాల తయారీలో వినియోగిస్తున్నారని తప్పుడు నమ్మకంతో ఈ వ్యాపారం విస్తరిస్తోందని అధికారులు తెలిపారు. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ చట్టం ప్రకారం అలుగులను వేటాడటం, వాటి భాగాలను విక్రయించడం నేరమని హెచ్చరించారు. పట్టుబడిన నిందితులను డీఆర్ఐ అధికారులు హనుమకొండ అటవీ అధికారులకు అప్పగించారు. అలుగు జాతి అంతరించిపోకుండా రక్షించేందుకు ప్రజలు సహకరించాలని, ఇలాంటి అక్రమ రవాణా గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**జై భీమ్ న్యూస్, (వరంగల్)**

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని, జెడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

# వరంగల్ మహా నగరంలో.. ఘనంగా ఆర్ఎస్ఎస్ పథసంచలన్





**వరంగల్ జై భీమ్ న్యూస్**

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) శతజయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం నగరంలో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు నిర్వహించిన పథసంచలన్ (కవాతు) ఘనంగా జరిగింది. నగరంలోని కాజీపేట, భవానీనగర్, విశ్వవిద్యాలయ నగర్, హసన్‌పర్తి, హనుమకొండ, ఖిలావరంగల్, కాశీబుగ్గ, వరంగల్ ప్రాంతాల్లో ఎనిమిది చోట్ల ఒకేసారి ప్రారంభమైన ఈ రూట్ మార్చ్ నగరవాసులను ఆకట్టుకుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరో 18 చోట్ల కూడా ఒకేసారి ప్రారంభమైన ఈ కవాతులో వేలాది మంది స్వయంసేవకులు పాల్గొన్నారు. కవాతులో ముందుగా ఆర్ఎస్ఎస్ ఘోష్ బృందం (బ్యాండ్ బృందం) వివిధ వాయిద్యాలను మ్రోగిస్తూ నడవగా, మధ్యలో పూలతో అలంకరించిన జీపుపై భారతమాత, డాక్టర్ హెగ్డేవార్, గురూజీ గోల్వాల్కర్ చిత్రపటాలు, భగవద్వజం (కాషాయ పతాకం)ను ప్రతిష్ఠించారు. వెనుక గణవేషధారులు (యూనిఫాం ధరించిన స్వయంసేవకులు) క్రమపద్ధతిలో, లయబద్ధంగా కవాతు చేస్తూ ముందుకు సాగారు. దారి పొడవునా స్థానికులు, మహిళలు భగవద్వజంపై పూలు చల్లి, మంగళహారతులు పట్టి స్వయంసేవకులను ఆత్మీయంగా స్వాగతించారు.

ఈ పథసంచలనంలో ఆర్ఎస్ఎస్ ప్రముఖ నాయకులు ప్రొఫెసర్ చిలకమారి సంజీవ, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, డాక్టర్ బందెల మోహన్‌రావు, ప్రొఫెసర్ గద్దె రమేష్, పృథ్వీరాజ్, కుక్కుడపు శ్రీనాథ్, జూలపల్లి కరుణాకర్, ప్రమోద్, డాక్టర్ కోదాటి సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు. మొత్తం ఆరువేలకుపైగా గణవేషధారులు పాల్గొన్న ఈ రూట్ మార్చ్ దేశభక్తి, క్రమశిక్షణ, సంఘటిత భావనల ప్రతీకగా నిలిచింది. శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రజల్లో దేశభక్తి చైతన్యం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# జేసీబీ డ్రైవర్ నిర్లక్ష్యం - మట్టికింద చిక్కుకున్న కూలి



కొత్తగూడెం జై భీమ్ న్యూస్

అజాగ్రత్త జేసీబీ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఓ కూలీ ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న ఘటన కొత్తగూడెం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని ఓ పాఠశాల ఎదుట పైప్ లైన్ పనులు జరుగుతున్న సమయంలో జేసీబీతో కాలువ తవ్వుతున్న డ్రైవర్ పొరపాటున మట్టి తవ్వి సంతోష్ అనే వలస కూలీపై పోశాడు. మట్టి కింద చిక్కుకున్న సంతోష్ గట్టిగా కేకలు వేస్తున్నా, యంత్ర ధ్వనుల మధ్య ఎవరూ వినిపించుకోలేదు. దీంతో ఆయన గంటకు పైగా మట్టికింద నరకయాతనను అనుభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఆ సమయంలో తోటి కూలీలు, స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. అలర్ట్ అయిన పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని, యంత్రాల సహాయంతో సంతోష్‌ను బయటకు తీశారు. అదృష్టవశాత్తూ ఆయనను సకాలంలో రక్షించారు. బాధితుడిని తక్షణమే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు జేసీబీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. నిర్లక్ష్యంగా పనులు నిర్వహించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. భద్రతా ప్రమాణాలు పాటించకపోవడమే ఇలాంటి ప్రమాదాలకు కారణమని వారు ఆరోపించారు.

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ని పరామర్శించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





జై భీమ్ న్యూస్ ( హన్మకొండ)

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ మృతి చెందిగా ఆదివారం హనుమకొండ లోని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి నివాసానికి సీ.ఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, కే.ఆర్ నాగరాజు తో కలిసి దొంతి కాంతమ్మ భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ - వరద రాజేశ్వర్ రావు, టిపిసిసి జనరల్ సెక్రటరీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# ఆర్టీసీ కార్గో సేవలు ప్రైవేట్ పరం

## లాభాల్లో ఉన్న విభాగం బదిలీపై విమర్శలు

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్


e-TENDER NOTIFICATION NO:C2/644(1)/2025-BH Dt.23.08.2025

Tender ID: 625450

TELANGANA STATE ROAD TRANSPORT CORPORATION

TENDER DOCUMENT FOR APPOINTMENT OF MASTER AGENCY FOR OPERATING TGSRTC LOGISTIC OPERATIONS (PARCEL, CARGO & COURIER) WITH CO-BRANDING

O/o THE CHIEF TRAFFIC MANAGER (M&C) &BUSINESS HEAD, BUS BHAVAN, RTC X ROADS, MUSHEERABAD, HYDERABAD-500020

Website: http://www.tgsrtc.telangana.gov.in

ASST. TRAFFIC MANAGER TSRTC Logistics, Bus Bhavan, Hyd-20.

లాభాల్లో నడుస్తున్న తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) కార్గో సేవలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించిన నిర్ణయం వివాదాస్పదమైంది. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో రూ.100 కోట్ల ఆదాయం, రూ.30 కోట్ల లాభాలు తెచ్చిన ఈ సేవలను కేవలం రూ.3 కోట్ల నెలవారీ ఒప్పందంతో ప్రైవేట్ బిడ్డర్‌కు అప్పగించడం విమర్శలకు దారి తీసింది. 2020లో ప్రారంభమైన ఆర్టీసీ కార్గో సేవలు తక్కువ సమయంలోనే ప్రజాదరణ పొందాయి. సంస్థ బస్సుల ద్వారా సరకు రవాణా చేస్తూ లాభదాయకంగా కొనసాగిన ఈ విభాగం, ఇప్పుడు ప్రైవేటు చేతుల్లోకి వెళ్లడం సిబ్బంది, యూనియన్లలో ఆందోళన రేపుతోంది. యాజమాన్యం మాత్రం "నిర్వహణ భారం ఎక్కువైందని", "డ్రైవర్లు, కండక్టర్లు కార్గో సేవలలో ఆసక్తి చూపకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నామని" చెబుతోంది. అయితే, విమర్శకులు ఈ వాదనలను "సాకులు"గా అభివర్ణిస్తూ, ఒక్కొక్కటిగా లాభదాయక విభాగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం ద్వారా ఆర్టీసీని బలహీనపరుస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య





జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి తల్లి కాంతమ్మ మృతిచెందగా ఆదివారం హన్మకొండలోని వారి నివాసానికి చేరుకుని వారి పార్థివ దేహానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఎంపీ పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంతమ్మ గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

# ఎం.జీ.ఎం మార్చరీలో మృత దేహాలకు నివాళులర్పించిన ఎమ్మెల్యే నాగరాజు





జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

హన్మకొండ జిల్లా ఐనవోలు మండల పరిధిలోని వనమాల కనపర్తి గ్రామానికి చెందిన మట్టెడ సుమన్ నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించగా అలాగే గర్నబెల్లి గ్రామానికి చెందిన రాజారపు రాజు అనారోగ్యంతో మరణించగా నేడు ఎం.జీ.ఎం మార్చరీలో మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజు. ఎమ్మెల్యే వెంట ఐనవోలు మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, సీనియర్ నాయకులు పోలేపల్లి బుచ్చిరెడ్డి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు

జై భీమ్ న్యూస్ (వరంగల్)





కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి. ఆదివారం హనుమకొండ భవాని నగర్ తన నివాసం యందు సంగెం మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సూధం శ్రీనివాస్,బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వాసం అనిల్,బెజ్జలా కోటేశ్వర్ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై స్వచ్ఛంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని అన్నారు.కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత, కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్లకుంట్ల రవీందర్, కాంగ్రెస్ మండల నాయకులు కోడూరి శ్రీనివాస్ రావు, పి నాగేష్, ఆళ్ల మధు, మల్లయ్య, రాయపాటి నవీన్, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో 9 అడుగుల కొండచిలువ కలకలం అటవీశాఖ, పోలీసులు అప్రమత్తం



హన్మకొండ జిల్లా (ఎల్కతుర్తి) జై భీమ్ న్యూస్

హుస్నాబాద్ నియోజకవర్గంలోని ఎల్కతుర్తి మండలం గుంటూరుపల్లి గ్రామంలో 9 అడుగుల పొడవైన కొండచిలువ ప్రత్యక్షమై గ్రామస్తుల్లో ఒకింత భయాందోళన నెలకొంది. ఆదివారం ఉదయం ఊరంకి లక్ష్మి ఇంటి వద్ద పెద్ద పరిమాణంలో పాము కదలాడుతున్నట్టు గమనించిన గ్రామస్తులు వెంటనే ఎల్కతుర్తి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు స్పందించి, పాములు పట్టడంలో నైపుణ్యం కలిగిన శ్రీధర్ అనే యువకుడి సహాయంతో కొండచిలువను సురక్షితంగా పట్టుకున్నారు. ఆ తర్వాత దానిని అటవీశాఖ అధికారుల సమక్షంలో అడవిలో విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి సీఐ రమేష్, ఎస్సై ప్రవీణ్, కానిస్టేబుల్ రాజు, గణేష్ మాట్లాడుతూ %-% వర్షాకాలంలో పాముల సంచారం ఎక్కువగా ఉంటుందని, రైతులు మరియు గ్రామస్తులు వ్యవసాయ బావులు, గోదాముల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అటవీశాఖ అధికారులు కూడా ప్రజలు భయపడకుండా, ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు తక్షణమే అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# కుల నిర్మూలన, ఆత్మగౌరవం, సమానత్వం,లక్ష సాధననే కె.వి.పి.ఎస్ ఆలోచన

జై భీమ్ న్యూస్ (హన్మకొండ)

ఈరోజు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో 28వ ఆవిర్భవ దినోత్సవజెండా ఆవిష్కరణ కార్యక్రమం 31వ డివిజన్ మహాత్మ జ్యోతిరావు పూలే నగర్ కె.వి.పి.ఎస్ జిల్లా నాయకురాలు నేతకాని భారతి అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క జెండా ఆవిష్కరణ దూడపాక రాజేందర్ కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆవిష్కరణ చేయగా ముఖ్య అతిథులుగా కే.వీ.పీ.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్ హాజరై మాట్లాడుతూ కేవీపీఎస్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1998 అక్టోబర్ 2న ఏర్పడి నాటినుండి గ్రామస్థాయి లో జరుగుతున్న కుల వివక్షత అంటరానితనం కుల బహిష్కరణ లను రెండు గ్లాసుల పద్ధతి సుమారుగా 2500 మంది కార్యకర్తలతో 129 రకాల వివక్షత రూపాలని వెలికి తీసి ప్రభుత్వాలకి నివేదిక సమర్పించిన ఎస్సీ,ఎస్టీ పున్నయ్య కమిషన్ ఏర్పాటుచేసిన ఇప్పటికీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక రకాల వివక్షత రూపాలు కొనసాగుతూనే ఉన్నాయి కె.వి.పి. ఎస్ లక్ష్యం కుల నిర్మూలన ఆత్మగౌరవం సమానత్వం సాధనలో నిరంతరం కార్యకర్తలు నాయకులు పాల్గొని ఆవిర్భావ దినోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ యొక్క కార్యక్రమంలో సి.ఐ.టీ యూ జిల్లా నాయకులు ఆలకుంట మల్లయ్య, ఉషయ,మామిడి రాజు, నరేష్, దేవేందర్, అఖిల, రజియా, సౌజన్య, ప్రవళి క, సరిత, ఎస్ సరిత, తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem సామాన్యుడి ఆయుధంగా

# అభ్యర్థులను మీరే ఎంపిక చేయాలి.. మీరే గెలిపించాలి





**ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి**
**మన ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే**
**దేశానికే ఆదర్శమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం**
**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి**
**బీజేపీ వాళ్లకు తెలంగాణపైన, బిసిలపైన ప్రేమ లేదు**
**కల్వకుంట్ల కుటుంబం అంతా కేసుల్లో ఇరుక్కుంది**
**స్థానిక సంస్థల ఎన్నికలలో 100శాతం గెలుపు మనదే**

జై భీమ్ న్యూస్ (జనగాం) :

రఘునాథపల్లి మండలం నిడిగొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో స్వేచ్ఛాయూత వాతావరణం ఎక్కువగా ఉంటుందని, అందుకే కాంగ్రెస్ పార్టీ ఇప్పటికి బలంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో దాదాపు 250 మంది ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక కాబోతున్నారని మనందరం కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. అన్నింటిని పరిగణలోకి తీసుకొని అభ్యర్థుల ఎంపిక ఉంటుందని గెలిచే అభ్యర్థులకే అవకాశాలు వస్తాయని సూచించారు. గ్రామంలో సర్పంచ్, ఎంపిటిసిలను గెలిపించిన వారే నాయకులని అన్నారు. రాబోయే రోజుల్లో వారికే వారికే పదవులు లభిస్తాయని స్పష్టం చేశారు. అభ్యర్థులను ఎంపిక చేసేది మీరే గెలిపించేది కూడా మీరేనని వెల్లడించారు. 100శాతం ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలు గెలుస్తామని, 95శాతం సర్పంచ్ స్థానాలను మనమే గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మనందరి ఎజెండా నియోజకవర్గ అభివృద్ధి, ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమేనని స్పష్టం చేశారు. బీజేపీ పార్టీకి తెలంగాణ పైన, బిసిలపైన ప్రేమ లేదని అన్నారు. బిసి రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే ఉలుకు పలుకు లేదని తెలిపారు. బిజెపికి కులాల మధ్య చిచ్చు పెట్టడం, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం మాత్రమే తెలుసని విమర్శించారు. కేసీఆర్, కే.టీ.ఆర్ ల అవినీతి బాగోతాలు బయటపెట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. వందల ఎకరాల భూములు, వేల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్, హరీష్ రావు కాళేశ్వరంలో ఇరుక్కుంటే, కే.టీ.ఆర్ కార్ రెస్ లో, కవిత లిక్కర్ కేసులో ఇరుక్కున్నారని ఏద్దేవా చేశారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం కేసుల పాలైందని అన్నారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మనందరి లక్ష్యం కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఒక్కటే నని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ కార్యకర్తలు గత 10 ఏళ్లుగా కడుపు కట్టుకొని పని చేశారని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో మిమ్ములను గెలిపించే బాధ్యత మాదేనని తెలిపారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో 1000 కోట్ల అభివృద్ధి జరగలేదని అది ఒక్క కడియం శ్రీహరి కే మాత్రమే సాధ్యం అయిందని స్పష్టం చేశారు. గెలిచే అభ్యర్థులను ఎంపిక చేసి ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, జనగామ, ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్లు శివరాజ్ యాదవ్, లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్, జీడికల్ ఆలయ కమిటీ చైర్మన్లు శ్రీధర్ రావు, మూర్తి, పీఏసీఎస్ చైర్మన్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ ఎం.హరిత**

జై భీమ్ న్యూస్ (రాజన్న సిరిసిల్ల)



రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి వినతులను స్వీకరించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమం రద్దయిన విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమము ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగిస్తామని వెల్లడించారు.

## పదవీ విరమణ పొందిన ఫైజ్ మొహియుద్దిన్‌కు ఘన సన్మానం





వరంగల్ జిల్లా జై భీమ్ న్యూ

భద్రాద్రి కొత్తగూడెంలో పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ.ఎన్.టి.యూ.సి 3194 ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిప్యూటీ డెమోగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన శ్రీ మొహమ్మద్ ఫైజ్ మొహియుద్దిన్ ని ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమం స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో ఆత్మీయంగా జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు ఫైజ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో పారామెడికల్ సిబ్బందికి నిజాయితీగా, నిబద్ధతతో సేవలందించారని ప్రశంసించారు. ఆయన సేవలు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా, డా. వాణిశ్రీ (జిల్లా వైద్య ఆరోగ్య అధికారి, పెద్దపల్లి) ప్రత్యేక అతిథిగా హాజరై ఫైజ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాస్ మీడియా ఆఫీసర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కె. ప్రసాద్, యూనియన్ మాజీ నాయకులు గోపాల్ రెడ్డి, సేనాచారి, యాదగిరి, సదానందరావు, ప్రస్తుత నాయకులు సోమేశ్వర్, బుచ్చిరెడ్డి, సంపత్, రామకృష్ణ, విష్ణు, వెంకట్ రెడ్డి, వల్లభ్, సుజాత, శ్రీకాంత్, రామ్మోహన్, కాళోజీ ఆరోగ్య విశ్వవిద్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, టీజీఓ రాష్ట్ర కార్యదర్శి కోల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు. ఫైజ్ పదవీ విరమణ అనంతరం ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని అందరూ ఆకాంక్షించారు.

## బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం

**లోకాయుక్త ఆర్డర్ ధిక్కరణపై విచారణ**

జగిత్యాల జిల్లా (బుగ్గారాం) జై భీమ్ న్యూస్

జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై లోకాయుక్త జస్టిస్ జారీ చేసిన ఆదేశాలను పంచాయతీ అధికారులు ధిక్కరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో లోకాయుక్త ఆఫ్ తెలంగాణ సోమవారం (అక్టోబర్ 6) ఉదయం 11 గంటలకు ఈ వ్యవహారంపై విచారణ నిర్వహించనుంది. వివరాల ప్రకారం, 2024 డిసెంబర్ 6న లోకాయుక్త జస్టిస్ ఇచ్చిన ఆదేశాల ప్రకారం బుగ్గారం పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసులో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సూచించారు. అయితే, ఆ ఆదేశాలను పంచాయతీ అధికారులు ఇప్పటివరకు అమలు చేయకపోవడంతో, ఇది ధిక్కరణగా పరిగణించబడింది. లోకాయుక్త ఆదేశాలను అమలు చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయగా, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ 2025 జనవరి 6న జిల్లా పంచాయతీ అధికారికి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తోంది. కానీ, ఈ ఉత్తర్వులు కూడా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో లోకాయుక్త దృష్టికి ఈ విషయం చేరింది. ఈ నేపథ్యంలో లోకాయుక్త ఆఫ్ తెలంగాణ ధిక్కరణ అంశంపై విచారణ జరపాలని నిర్ణయించింది. తీర్పు అమలులో నిర్లక్ష్యం చూపిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. విచారణకు సంబంధించి పిర్యాదుదారునికి హాజరు కావాలని లోకాయుక్త కార్యాలయం నోటీసులు జారీ చేసింది.

## వేములవాడ రాజన్న సన్నిడిలో ఎస్పీ మహేష్ బి. గీతే

రాజన్న సిరిసిల్ల జిల్లా (వేములవాడ) జై భీమ్ న్యూస్



జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ) మహేష్ బి. గీతే ఆదివారం దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి వచ్చిన ఎస్పీ, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళారతిలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో ఎస్పీకి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ రాజన్న ఆలయం తనకు ఆధ్యాత్మిక శాంతిని ప్రసాదిస్తుందని, ప్రతి సందర్శనలోనూ భక్తుల కోసం ఆలయ నిర్వహణ అద్భుతంగా సాగుతోందని అన్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ, పోలీసులు మరియు దేవస్థానం అధికారులు సమన్వయంతో భక్తుల సౌకర్యార్థం సమర్థవంతమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సెలవుదినం కావడంతో వేములవాడ ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. ధర్మదర్శన, ప్రత్యేక దర్శన క్యూలైన్లలో భక్తులు బారి క్యూలలో నిలబడి స్వామివారి దర్శనం పొందారు. ఆలయ భక్త నియంత్రణ, ట్రాఫిక్ సౌకర్యాలు, భద్రతా చర్యలను ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు అదనపు పోలీసు సిబ్బందిని మోహరించినట్లు తెలిపారు. స్థానిక భక్తులు, అధికారులు ఎస్పీ దర్శనానికొచ్చిన సందర్భంగా ఆయనను ఆత్మీయంగా ఆహ్వానించారు. వేములవాడ పట్టణం మొత్తం రాజన్న నామస్మరణతో నిండిపోగా, భక్తుల జైజై కారాలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది.

## డిజిటల్ ప్రపంచంలో మహిళలు అప్రమత్తంగా ఉండాలి - సీపీ సజ్జనార్

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



డిజిటల్ యుగంలో మహిళలు మరింత జాగ్రత్తగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు. ఆన్‌లైన్ వేదికలపై వ్యక్తిగత ఫోటోలు, సున్నితమైన సమాచారాన్ని పంచుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. నగరంలో జరుగుతున్న జిటో కనెక్ట్ 2025 కార్యక్రమంలో మహిళా పారిశ్రామికవేత్తలతో భేటీ అయిన ఆయన, మోసగాళ్లు నకిలీ గుర్తింపులతో నమ్మించి మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోసపోయారని తెలిసిన తర్వాత కూడా కొందరు వారితో మాట్లాడడం మరింత ప్రమాదకరమని సజ్జనార్ తెలిపారు. ఆన్‌లైన్‌లో ఎవరినైనా గుడ్డిగా నమ్మకండి. ఏ సమాచారమైనా పంచుకునే ముందు ధృవీకరించుకోవాలి, అని సూచించారు. మహిళలు డిజిటల్ ప్రపంచాన్ని సురక్షితంగా మార్చడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ పోలీస్ విభాగంలో మహిళా ఐపీఎస్ అధికారుల పాత్రను ఆయన ప్రశంసించారు. “వారు క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారు. మహిళలు దేశానికి శక్తి, స్ఫూర్తి” అని అభినందించారు. జిటో కనెక్ట్ 2025 ప్రదర్శన మూడు రోజులపాటు కొనసాగుతుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించిన ఈ కార్యక్రమంలో బాబా రాందేవ్, స్మృతి ఇరానీ, బొమన్ ఇరానీ, సూర్యకుమార్ యాదవ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు - ఎస్పీ కాంతిలాల్ పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్



జిల్లాలో గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పోలీస్ అధికారి (ఎస్పీ) కాంతిలాల్ పాటిల్ తెలిపారు. గంజాయి పండించినా, అమ్మినా, సేవించినా లేదా రవాణా చేసినా ఎవరినీ విడిచిపెట్టబోమని హెచ్చరించారు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 51 కేసులు నమోదు చేసి, 95 మందిని అరెస్ట్ చేసి, సుమారు రూ.50 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. గంజాయి పండించే రైతులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి రైతు భరోసా పథకాన్ని రద్దు చేయాలని కూడా సిఫార్సు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సమాచారం ఇచ్చేవారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇస్తూ, ప్రజలు గంజాయి సాగు, రవాణా లేదా విక్రయాల గురించి సమాచారం అందించాలన్నారు. ఇందుకు 8712670551 లేదా డయల్ 100 ద్వారా పోలీసులను సంప్రదించవచ్చని సూచించారు. మాదకద్రవ్యాల ప్రభావం యువతను తప్పుదారి పట్టిస్తోందని ఆందోళన వ్యక్తం చేసిన ఎస్పీ, దీనిని సమాజం మొత్తం ఎదుర్కోవాల్సిన బాధ్యతగా పిలుపునిచ్చారు. పోలీసు శాఖతో పాటు ప్రజలు, గ్రామస్థాయి నాయకులు, విద్యాసంస్థలు కలిసి కృషి చేస్తేనే గంజాయి నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా దృష్ట్యా పోలీస్ గ్రీవెన్స్ డే తాత్కాలికంగా రద్దు

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీఎస్**




జై భీమ్(భూపాలపల్లి న్యూస్)

జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ మరియు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో, ప్రతి సోమవారం నిర్వహించబడే పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయబడింది. స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిన అనంతరం, ఈ కార్యక్రమాన్ని యథావిధిగా తిరిగి ప్రారంభిస్తాము అని ఎస్పీ పేర్కొన్నారు. అందువల్ల జిల్లాలోని ప్రజలు ప్రస్తుతం ప్రతి సోమవారం ఫిర్యాదుల నిమిత్తం జిల్లా పోలీస్ కార్యాలయానికి రావద్దని, ప్రవర్తనా నియమావళి ముగిసిన తర్వాత మాత్రమే రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# తోట సుధాకర్ మాతృమూర్తికి జర్నలిస్టుల నివాళి

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ మాతృమూర్తి తోట వెంకటమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ నాయకులు వారి స్వగ్రామం హనుమకొండ జిల్లా నడికుడ మండలం చౌట్పర్తి గ్రామానికి చేరుకుని నివాళులు అర్పించారు. జర్నలిస్టులు వెంకటమ్మ భౌతికకాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించడంతో పాటు, తోట సుధాకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, హౌసింగ్, వెల్ఫేర్ రాష్ట్ర కన్వీనర్ వల్లాల వెంకటరమణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఆర్ లెనిన్, రాష్ట్ర కార్యదర్శి తడుక రాజ్ నారాయణ గౌడ్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నల్లాల బుచ్చి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పొడిశెట్టి విష్ణు వర్ధన్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు యాంసాని శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోదాటి గోపి, నాయకులు అబ్బు



వెంకట్ రెడ్డి, దండు మోహన్, ముదిగిరి ఓదెలు, చెరుకు సుధాకర్, చిట్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఐలయ్య, అలాగే ఎండి ఉస్మాన్ పాషా, కిరణ్ రెడ్డి, తాండూరి గోపి, మనోహర్, ఏ. రవీందర్, గంగాధర్, విజేందర్, పి.కిషోర్ కుమార్, రాజు, అనిల్ కాందారి తదితరులు పాల్గొన్నారు. వారి మాతృమూర్తి మరణం జర్నలిస్టు వర్గాలలో విషాదాన్ని మిగిల్చిందని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ఆకాంక్షించారు.

# బరాబర్ కబ్జా చేస్తా.. ఫెన్సింగ్ వేసుకుంటా"

**హైడ్రాకు సవాల్ విసిరిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**
**వివాదాస్పద 11 ఎకరాల భూమిపై బాజప్తా ఫెన్సింగ్**
**హైడ్రా నిశ్శబ్దం ప్రశ్నార్థకం**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

గాజుల రామారం సర్వే నంబర్ 307లోని వివాదాస్పద భూమిపై తెలంగాణ శాసనసభ్యుడు అరికెపూడి గాంధీ చేసిన చర్యలు రాజకీయ వర్గాల్లో సంచలనానికి దారితీశాయి. సుమారు 11 ఎకరాల భూమికి సంబంధించి కబ్జా ఆరోపణలు ఎదుర్కొంటున్న గాంధీ ఆదివారం ఉదయం స్వయంగా అక్కడకు చేరుకుని ఫెన్సింగ్ పనులు ప్రారంభించారు. భూమి చుట్టూ బ్లూ షీట్స్ వేయిస్తూ బరాబర్ కబ్జా చేస్తా... ఫెన్సింగ్ వేసుకుంటా" అని హైడ్రా అధికారులకు సవాల్ విసరడంతో పరిస్థితి మరింత వేడెక్కింది. స్థానికులు, రాజకీయ నాయకులు, సామాజిక మాధ్యమాల్లో ఈ వ్యాఖ్యలపై తీవ్ర చర్చ కొనసాగుతున్నాయి. ఆదివారం ఉదయం గాంధీ అనుచరులు పెద్ద సంఖ్యలో గాజుల రామారం ప్రాంతానికి చేరుకున్నారు. ట్రాక్టర్లు, లారీలు, ట్రక్కుల ద్వారా ఫెన్సింగ్ స్తంభాలు, బ్లూ షీట్స్ తరలించడంతో ఆ ప్రాంతం ఒక్కసారిగా కిక్కిరిసిపోయింది. స్థానికులు ఆశ్చర్యంగా చూస్తుండగానే గాంధీ స్వయంగా అక్కడకు చేరుకొని పర్యవేక్షణ చేపట్టారు. సుమారు కొన్ని గంటల్లోనే భూమి చుట్టూ ఫెన్సింగ్ పనులు పూర్తి చేయడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. కొందరు దీనిని 'ప్రభుత్వ భూమిని ఆక్రమించడమే' అని పేర్కొంటుండగా, మరికొందరు 'సొంత పత్రాలతోనే భూమి రక్షణ చర్యలు' అని వాదిస్తున్నారు. సాధారణంగా చిన్నపాటి నిర్మాణాలు, పేదల ఇళ్లు, గుడిసెలు అనధికారమంటూ కూల్చివేయడంలో వేగంగా వ్యవహరించే హైడ్రా అధికారులు ఈసారి మాత్రం మౌనం పాటించడం ప్రశ్నార్థకమని స్థానికులు అంటున్నారు. వీకెండ్ వచ్చినా పేదల ఇళ్లు కూల్చేస్తారు... కానీ పెద్ద మనిషి ఫెన్సింగ్ వేస్తే చూడనట్టు ఉంటారా?" అని స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా అధికారులు మాత్రం "సర్వే, రికార్డులు పరిశీలిస్తున్నాం. అవసరమైతే చర్యలు తీసుకుంటాం" అని చెబుతున్నారు.



గాజుల రామారం సర్వే నంబర్ 307లోని ఈ 11 ఎకరాల భూమి గత కొన్నేళ్లుగా వివాదాస్పదంగానే ఉంది. కొంతమంది స్థానికులు పాత రికార్డుల ఆధారంగా ఇది ప్రైవేట్ భూమి అని వాదిస్తుండగా, మరికొందరు ఇది ప్రభుత్వ భూమి అని చెబుతున్నారు. ఇప్పటికే ఈ భూమిపై పలు ఫిర్యాదులు, కోర్టు కేసులు కూడా నడుస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో గాంధీ ఫెన్సింగ్ వేయడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశమైంది. విపక్షాలు గాంధీ చర్యలను తీవ్రంగా ఖండించాయి. బీజేపీ నేతలు "ప్రజా ప్రతినిధి చట్టానికి లోబడి కాకుండా వ్యవహరించడం సిగ్గుచేటు" అని విమర్శించారు. జనసేన ప్రతినిధులు కూడా "హైడ్రా అధికారులు పేదలపై చూపించే కఠినత రాజకీయ నాయకులపై ఎందుకు చూపించడం లేదు?" అని ప్రశ్నించారు. ఇక కాంగ్రెస్ పార్టీ అంతర్గతంగా కూడా ఈ ఘటనపై చర్చ మొదలైంది. కొందరు గాంధీకి మద్దతుగా "ఆ భూమిపై ఆయనకే హక్కు ఉంది" అంటుండగా, మరికొందరు "ఇలాంటి వివాదాలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీస్తాయి" అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో గాంధీ వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. "బరాబర్ కబ్జా చేస్తా.. ఫెన్సింగ్ వేసుకుంటా" అనే వాక్యం నెటిజన్లలో వ్యంగ్య మీమ్స్, విమర్శలతో ట్రెండ్ అవుతోంది. స్థానికంగా అయితే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. "ఇలా పెద్ద నాయకులు వస్తే, మేమెవరు మన హక్కులు రక్షించుకునేది?" అని ఒక మహిళ కన్నీటి పర్యంతమయ్యారు. ఇప్పటివరకు హైడ్రా అధికారులు, రెవెన్యూ శాఖ ఈ ఘటనపై ఎటువంటి అధికారిక ప్రకటన చేయలేదు. అయితే పౌర సంస్థలలోని వర్గాలు సర్వే ఆధారాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిందే అని అంటున్నాయి. ఈ ఘటనతో గాజుల రామారం ప్రాంతంలో ఉద్రిక్తత నెలకొంది. భూమి హక్కులపై పాత వివాదం మళ్లీ ముదిరే అవకాశముందని స్థానిక ప్రజలు గుసగుసలాడుతున్నారు.

# 'కాంతార' కథ వెనుక 20 ఏళ్ల నాటి గొడవ

**ఆసక్తికర విషయాలు చెప్పిన రిషబ్ శెట్టి**

తన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి, ఆ సినిమా కథ పుట్టుక వెనుక ఉన్న ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. 20 ఏళ్ల క్రితం తన గ్రామంలో జరిగిన ఒక వాస్తవ సంఘటనే ఈ చిత్రానికి స్ఫూర్తి అని ఆయన తెలిపారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'కాంతార' సృష్టి వెనుక ఉన్న రహస్యాలను పంచుకున్నారు. "సుమారు 20 ఏళ్ల క్రితం మా ఊరిలో వ్యవసాయ భూమికి సంబంధించి ఒక రైతుకు, అటవీ అధికారికి మధ్య పెద్ద ఘర్షణ జరిగింది. నేను దానిని కేవలం ఇద్దరు వ్యక్తుల మధ్య గొడవగా చూడలేదు. ప్రకృతికి, మానవ అవసరాలకు మధ్య జరుగుతున్న సంఘర్షణగా భావించాను. ఆ ఆలోచన నుంచే 'కాంతార' కథకు బీజం పడింది. మన సంస్కృతి, వ్యవసాయం చుట్టూ ఎలా అల్లుకుపోయిందో ఆలోచించడం మొదలుపెట్టాను" అని రిషబ్ వివరించారు. సినిమాలో అత్యంత కీలకమైన క్లైమాక్స్ సన్నివేశాల గురించి మాట్లాడుతూ, "అందరూ క్లైమాక్స్ గురించి గొప్పగా మాట్లాడుకుంటున్నారు. నిజానికి, ఆ సన్నివేశాల విజువల్స్ నేను కేవలం ఊహించుకున్నాను. నా వెనుక ఏదో ఒక అతీత శక్తి ఉండి ఆ సన్నివేశాలను రాయించిందని నేను బలంగా నమ్ముతాను" అని ఆయన అన్నారు. కథలో ఆలోచింపజేసే అంశం ఉంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారని రిషబ్ శెట్టి అభిప్రాయపడ్డారు. "మన కంటెంట్ సామాన్యులకు కూడా సులభంగా అర్థమయ్యేలా ఉండాలి. అప్పుడే అది ప్రాంతీయ పరిమితులను దాటి అందరికీ చేరువవుతుంది. 'కాంతార' విషయంలో నా నమ్మకం మరోసారి నిజమైంది" అని ఆయన పేర్కొన్నారు.




# పాము కాటుకు మహిళా కూలి రైతు మృతి



జై భీమ్ న్యూస్ (ముదిగొండ)

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం పమ్మి గ్రామానికి చెందిన మహిళా కూలీ రైతు జాలాది రాధ (50) పాము కాటుతో మృతి చెందింది. వివరాల ప్రకారం, రాధ ఆదివారం ఉదయం సుమారు ఏడు గంటల సమయంలో పమ్మి గ్రామ శివార్లలోని పత్తి చేనులో ఇతర కూలీలతో కలిసి పత్తి వేరు తీయడం చేపట్టింది. ఈ క్రమంలో రక్తపింజర పాము ఆమెను కాటు వేయడంతో ఆమె ఒక్కసారిగా కేకలు వేసింది. తోటి కూలీలు హుటాహుటిన రాధను నేలకొండపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అయితే, అప్పటికే ఆమె పరిస్థితి విషమించడంతో మార్గమధ్యలోనే మృతి చెందారు. ఈ ఘటనతో పమ్మి గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతురాలు రాధకు కుమారుడు, కూతురు ఉన్నట్లు తెలిసింది. గ్రామ ప్రజలు ఆమె మృతిపై సంతాపం వ్యక్తం చేశారు.

## ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర రోడ్డు ప్రమాదం

**వరుసగా ఏడు కార్ల ఢీ!**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్ ఔటర్ రింగ్ రోడ్డుపైలిలి ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వరుసగా ఏడూ కార్లు ఒకదానికొకటి ఢీకొనడంతోలిలి అక్కడ ఒక్కసారిగా కలకలం రేగింది. ఈ ఘటనలో ఆరు కార్లు తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, అదృష్టవశాత్తూ అన్ని వాహనాల్లో ఎయిర్‌బ్యాగ్‌లు తెరుచుకోవడంతో పెద్ద ప్రాణనష్టం తప్పింది దసరా సెలవులు ముగియడంతో నగరానికి తిరిగివస్తున్న వాహనాల రద్దీ పెరగడం వల్ల ప్రమాదం సంభవించినట్లు పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాదం కారణంగా ఔటర్ రింగ్ రోడ్డుపై సుమారు రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని దెబ్బతిన్న వాహనాలను పక్కకు తరలించి ట్రాఫిక్‌ను సజావుగా కొనసాగించే చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను కనుగొనేందుకు రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## భీహెచ్ఈఎల్ ఉద్యోగులకు గర్వకారణం

**గ్రూప్-1లో ఆర్టీఓ, డీఎస్పీగా ఎంపిక**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో భీహెచ్ఈఎల్ సంస్థకు చెందిన ఇద్దరు ఉద్యోగులు ప్రతిభ కనబరచి విశేష గౌరవం పొందారు. భీహెచ్ఈఎల్ మేనేజర్లు జగదీష్ ఆర్టీఓగా, నిషాంత్ డీఎస్పీగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను సన్మానించి అభినందించగా, డీఎస్పీగా ఎంపికైన నిషాంత్‌ను శాఖాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయంతో భీహెచ్ఈఎల్ సంస్థ ఉద్యోగులు, ఉన్నతాధికారులు గర్వాన్ని వ్యక్తం చేశారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు కష్టపడి గ్రూప్ పరీక్షలకు సిద్ధమైన ఈ ఇద్దరు అధికారులు తమ విజయానికి కుటుంబం, సహచరులు, సంస్థ మద్దతే ప్రేరణగా నిలిచిందని తెలిపారు. "భీహెచ్ఈఎల్‌లో ఉద్యోగం కొనసాగిస్తూనే, ప్రభుత్వ సేవలో మరింత ప్రజాసేవ చేయడం మా అదృష్టం" అని జగదీష్, నిషాంత్ అన్నారు.

## వృద్ధురాలు మెడలోంచి పుస్తెలతాడు లాక్కెళ్లిన దుండగులు

ఐనవోలు : (జై భీమ్ న్యూస్)



వ్యవసాయ భూమి వద్దకు వెళుతుండగా వృద్ధురాలు మెడలోంచి పుస్తెలతాడు లాక్కెళ్లిన సంఘటన ఐనవోలు పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.ఎస్ఐ పస్తం శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం...మండలంలోని కొండపర్తి గ్రామం వరంగంటి మనమ్మ (65) భర్త రాజిరెడ్డి గ్రామ శివారులో వ్యవసాయ భూమి వద్దకు నడుచుకుంటూ వెళుతుండగా మార్గమధ్యలో ద్విచక్ర వాహనంపై ఒక వ్యక్తి వచ్చి లిఫ్ట్ ఇచ్చాడు.తారల సాంబయ్య బెండకాయ చేను వద్దకు వెళ్ళగానే అట్టి వ్యక్తి బెండకాయలు తెంపుకుంటా అనగానే ఆమె అతని బండి నుండి దిగుతుండగా నా మెడలోని బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని ద్విచక్ర వాహనం పై పారిపోయాడు.ఆమె లబోదిబోమంటూ అరవడంతో చుట్టుపక్కల వారు అంతా గుమిగూడి జరిగిన సంఘటన తెలుసుకొని వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న ఎస్ఐ శ్రీనివాస్ తమ సిబ్బందితో హుటాహుటిన గ్రామానికి వెళ్లి జరిగిన సంఘటన గురించి ఆరా తీశారు. బాధితుల నుంచి ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.